| Article Date | Headline / Summary | Publication |
|---|---|---|
| 14 Jan 2026 | Travel insurance for a hassle-free trip | Andhra Prabha (Telugu) |

# చిక్కులు లేని విహారయాత్రకు
# ట్రావెల్ ఇన్సూరెన్స్

**ముంబై** :మన దేశంలో 2025 లో జులై నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో 83.89 లక్షల మంది పర్యాటకులు వివిధ గమ్య స్థానాలకు ప్రయాణించారని పర్యాటక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2024లో ఈ ఇదే కాలంలో ఈ సంఖ్య 76.90 లక్షలు. 2025లో 9 శాతం పర్యాటకులు పెరిగారు. విదేశాల్లో విహార యాత్రలకు వెళ్లే వారు వీసా, విమాన టికెట్లు, హోటల్ బుకింగ్స్‌తో పాటు సరైన ట్రావెల్ ఇన్సూరెన్స్ పాలసీని పొందడం తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాల్సిన మరో ముఖ్యమైన అంశమని బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ రిటైల్ బిజినెస్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ రాకేష్ కౌల్ సూచించారు. ఒక వ్యక్తి ఏ దేశంలో పర్యటిస్తున్నా కొన్ని అత్యవసర పరిస్థితులు ఎదుర్కోవాల్సి రావచ్చని, అందుకు సిద్ధంగా ఉండేందుకు వీలుగా ట్రావెల్ ఇన్సూరెన్స్‌ను తప్పనిసరిగా కలిగి ఉండడం మంచిదని తెలిపారు. దేశీయంగా ప్రయాణిస్తున్న సమయంలో హెల్త్ ఇన్సూరెన్స్ ఉంటే సులభం అవుతుంది. అదే విదేశాల్లో పర్యటించే సమయంలో వైద్యం పరంగా అత్యవసర



పరిస్థితి ఏర్పడితే విదేశాల్లో ఆరోగ్య సంరక్షణ ఖర్చు ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయాల్లో ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుంది.

ట్రావెల్ ఇన్సూరెన్స్‌లో హాస్పిటలైజేషన్, డాక్టర్ కన్సల్టేషన్, అత్యవసర చికిత్స, సర్జరీలు, అంబులెన్స్ ఛార్జీలు, అవసరమైతే తరలింపును కూడా కవర్ చేస్తుంది. కొన్ని ఇన్సూరెన్స్ సంస్థలు వైద్య సహాయం, ఇతర కన్సియర్ట్ సేవలతో సహా సహాయ సేవలను కూడా అందిస్తారు. తక్షణ వైద్య తరలింపు, తీవ్రమైన పరిస్థితి ఏర్పడితే స్వదేశానికి తిరిగి రావడం అవసరమైన సమయంల, ట్రావెల్ ఇన్సూరెన్స్ ఎయిర్ అంబులెన్స్ సేవలు, స్వదేశానికి తిరిగి వచ్చేందకు రవాణాను కల్పిస్తాయి. భారతీయ ట్రావెల్ ఇన్సూరెన్స్ రంగం 12 శాతం సీఏజీఆర్ వద్ద పెరుగుతోందని రాకేష్ కౌల్ తెలిపారు.

అత్యవసర పరిస్థితుల వల్ల సెలవులు రద్దు అయ్యే అవకాశం ఉంటుంది. ఇది వ్యక్తిగత అనారోగ్యం, గాయం, కుటుంబంలో మరణం, ప్రకృతి వైపరీత్యాలు వల్ల కూడా జరగవచ్చు. వాతావరణం, సాంకేతిక సమస్యల మూలంగా విమాన సర్వీస్ రద్దు లేదా ఆలస్యం కారణంగా కూడా ప్రయాణాలు ఆలస్యం కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రిప్‌ను రద్దు చేస్తే అంతర్జాతీయ ట్రావెల్ ఇన్సూరెన్స్ మీ నాన్-రిఫండబుల్ బుకింగ్స్ కోసం మీకు రీయంబర్స్‌మెంట్ అందిస్తుంది. కవర్ చేసిన కారణాలతో రద్దు అయితే విమాన, హోటల్స్, టూర్ ప్యాకేజీలు ఇందులో ఉంటాయి. సుదీర్ఘమైన ఆలశ్యం జరిగితే హోటల్ బస, భోజనం, ప్రత్యామ్నాయ రవాణా కోసం అంతర్జాతీయ ట్రావెల్ ఇన్సూరెన్స్ రీయింబర్స్‌మెంట్ చేస్తుంది. విమానాశ్రయాల నుంచి హోటల్ వరకు మీ వస్తువులు, బ్యాగేజీ దొంగిలించబడినా ట్రావెల్ ఇన్సూరెన్స్ పరిహారం అందిస్తుంది. ఎలక్ట్రానిక్ పరికరాలు, విలువైన వస్తువుల దొంగతనం కారణంగా వచ్చే నష్టాలను కూడా కొన్న ట్రావెల్ ఇన్సూరెన్స్ పాలసీలు కవర్ చేస్తాయి.

పర్సనల్ లయబిలిటీ కవరేజ్ ఉంటే చట్టపరమైన ఖర్చులు, పరిహారం క్లెయిముల నుంచి రక్షణ అందిస్తాయి. ఊహించని సంఘటనల కారణంగా భారీగా ఆర్థిక భారాలను ఎదుర్కోవడయనుంచి రక్షణ కల్పిస్తుంది. రాజకీయ అశాంతి, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే యాడ్ ఆన్‌లతో కూడిన పాలసీ తీసుకుంటే సురక్షితంగా తరలించే అవకాశం ఉంటుంది. సమగ్ర ట్రావెల్ ఇన్సూర్స్ పాలసీ ఉంటే పాస్‌పోర్టు, ఇతర అవసరమైన ట్రావెల్ డాక్యుమెంట్స్ పోగొట్టుకున్నా, దొంగతనం జరిగినా ట్రావెల్ పాలసీ పాస్‌పోర్టు సహాయం అందిస్తుంది. రీప్లేస్ మెంట్లను వేగవంతం చేస్తుంది. ట్రావెల్ ప్లాన్‌లకు అంతరాయాలను నివారిస్తుంది. ప్రమాదవశాత్తు మరణం జరిగితే ఇన్సూర్ చేసిన వ్యక్తి లబ్దిదారులకు ఆర్థిక పరిహారం అందిస్తుంది. సమగ్ర అంతర్జాతీయ ట్రావెల్ ఇన్సూరెన్స్ పాలసీ విదేశాల్లో తలెత్తే వైద్య అవసర పరిస్థితులను కవర్ చేయడంతో పాటు, ఇన్సూరెన్స్ చేసిన వ్యక్తికి మానసిక, ఆర్థిక ఉపశమనాన్ని అందిస్తాయని రాకేష్ కౌల్ వివరించారు.